ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం | 1 | మే | 2025 | పేజీలు: 5

# ఘనంగా మహాత్మా బసవేశ్వర 892వ జయంతి వేడుకలు



ఎల్లారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ) అభ్యుదయ విశ్వగురువు, సమానతావాది కుల, మత, వర్గ , లింగ భేదాలను ప్రశ్నించిన మొట్టమొదటి సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుని 892 వ జయంతి వేడుకలను, బుధవారం అక్షయ తృతీయ నాడు వీర శైవ లింగాయత్ ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి గ్రామానికి వెళ్ళే దారిలో ఫైర్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బసవేశ్వరుని విగ్రహానికి వీరశైవ లింగాయత్ జంగమ ల ఆధ్వర్యంలో నీలకంటేశ్వర ఆలయ పూజారి పెద్ద సంగప్ప, ప్రత్యేక పూజలు చేసి టెంకాయలు కొట్టి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, నాటి సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ విభేదాలను, లింగ వివక్షతను తీవ్రంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని కొనియాడారు. లింగాయత్ ధర్మాన్ని స్థాపించి, సామాజిక సమానత్వానికి కృషి చేసిన మహనీయుడు బసవేశ్వరుడు అని, అయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ జంగమ. అద్యక్షులు ముత్తి వీరప్ప, ప్రధాన కార్యదర్శి కపిల బసప్ప, గౌరవ అధ్యక్షులు పెద్ద సంగప్ప, సలహాదారులు నాయకోటి శేఖర్, వీర శైవ లింగాయత్ సభ్యులు ముత్తి రామప్ప, అశోక్, మఠం శివ, వీర ప్రసాద్, అనిల్ కుమార్ , మహిళలు రాధిక, శాంత, తదితరులు పాల్గొన్నారు.




# ఔషధాల పండ్లు.. అల్లనేరేడు పండ్లు!

**పెళ్లిళ్లకు పందిరి వేయడానికి శుభసూచకం ఈ యొక్క చెట్టు కొమ్మలు.**

**మార్కెట్లోకి అందరికీ ఇష్టమైన అల్లా నేరేడు పండు..!**

**షుగర్ వ్యాధిగ్రస్తులు సైతం తినవచ్చు...!**

రామారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) ఔషధ గుణాలు కలిగిన అల్లనేరేడు పండు ఏడాదికి ఒక్కసారైనా తినాలనిది పెద్దలు చెబుతుంటారు. వర్షాకాలం ఆరంభంలోనే అల్ల నేరేడు పండ్లు మార్కెట్లో కనిపిస్తాయి. పులుపు తీపి వెదరు రుచులతో అటు చిన్నపిల్లల నుంచి ఇటు పెద్దల దాకా అందరి నోరించేది అల్లనేరేడు పండ్లు. ఈ అల్లనేరేడు పండ్లలో సి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లలో షుగర్ వ్యాధిగ్రస్తులు కూడా నిర్భయంగా తినవచ్చు శరీరంలోని మలినాలను శుభ్రపరిచి గుణం అల్లనేరేడు పండ్లు.. జీర్ణ ప్రక్రియ కూడా నేరేడు పండ్లు దోహదపడుతుంది సామాన్యుల నుంచి సంపన్నుల వరకు ఇష్టపడి అల్లనేరేడు పండు మార్కెట్లో ఈ పండ్లు దొరకడం చాలావరకు కష్టం. సుమారు రెండు నెలలపాటు వీటివిక్రయాలు కొనసాగితే వీటిని తినడం వలన ప్రజలలో కిడ్నీలలోని రాళ్లు సైతం పోగొడుతుందని నమ్మకం ఉంది.



ఎక్కడ చూసిన దొరకడం లేదు. రైతు పొలంలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా దొరికే అల్లనేరేడు పండు ఈరోజులలో కాడ మీద తప్ప అల్లనేరేడు చెట్లు మాత్రం దొరకడం లేదు. ఒకప్పుడు ఎక్కడ పడితే పొలాల్లోకి వెళ్తే విచ్చలవిడిగా దొరికే అల్లనేరేడు పండు ఇప్పుడు తిందామనుకుంటే దొరకడం లేదు.

### కన్ను మరుగుతున్న వృక్షాలు....

ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో అల్లనేరేడు చెట్లు కనిపించేవి. ఇంటి పరిసర ప్రాంతాలలో పొలం గట్లలో కనిపిస్తుండేది, ఇలాంటి చెట్లు ప్రస్తుతం పకృతి వైపరీత్యాలతో కనుమరుగై పోతున్నాయి. తినాలని ఆశ కనిపించడం లేదు. వీటి వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకున్నప్పటికీ ప్రజలు విక్రయించాలని ఆశతో

### మార్కెట్లో హైబ్రిడ్ అల్ల నేరేడు పండు...

నిత్యవసర ధరలు నింగినట్టినట్టే మార్కెట్లో అక్కడక్కడ లభిస్తున్న అల్లో నేరేడు పండు చాలా వరకు హైబ్రిడ్ పండ్ల విక్రయిస్తున్నారు. ధర మాత్రం ఆ మంతం మార్కెట్లో పలుకుతున్నారని సామాన్య ప్రజలు చెబుతున్నారు. వీటిని తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు

# నగదు, ఆభరణాల కోసం హత్య కేసులో నిందితుడి అరెస్ట్

## లింగంపేట్ పోలీస్ వారి దర్యాప్తులో వెల్లడి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 30. డబ్బు, ఆభరణాల కోసం వృద్ధురాలిని హత్య చేసిన కేసులో సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుని పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజెస్ చంద్ర అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తేది 23.04.2025 నా ఉదయం 10.30 గంటల సమయంలో లింగంపేట్ పోలీస్ వారికి శిరీష అనే మహిళా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసినదన్నారు. ఆ ఫిర్యాదులో ఫిర్యదురాలు తల్లి అయిన లక్ష్మి ( 45 ) సంవత్సరాలు, తమ తండ్రి మృతి చెందడంతో ఒక్కతే ఒంటరిగా ఉంటూ కూలి పని చేసుకుం%ం%టూ జీవితం గడుపుతుందనీ, తాను ( ఫిర్యాదురాలు ) హైదరాబాద్లో లో ఉంటున్నానని 20.04. 2025, 21.04.2025 రోజులలో తన తల్లికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయక పోవటంతో అనుమానం వచ్చి పక్క ఇంటి వారికీ ఫోన్ చేయగా మృతురాలి ఇంటిలో నుండి దుర్వాసన వస్తుందని వారు తెలుపగా నేను నా భర్తతో పాటు లింగంపేట లోని తన తల్లి ఇంటికి వచ్చి చూడగా నిజంగానే తన తల్లి చనిపోయి కనిపించినది. ఇట్టి విషయమై దరఖాస్తు ఇవ్వగా లింగంపేట పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, డీఎస్పీ ఎల్లారెడ్డి పర్యవేక్షణలో ఒక బృందం ఏర్పాటు చేసుకొని సీసీటీవీ కెమెరాల ద్వారా, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో, పాత నేరస్తుడు అయిన గ్యారబొయిన ..మిగతా 2లో



## నగదు, ఆభరణాల కోసం

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

శ్రీకాంత్ పైన అనుమానం కలిగి పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందని, విచారణ అనంతరం కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుంది. కేసు వివరాలు మృతురాలు , నిందితుడు ఇద్దరు కలిసి మృతురాలు ఇంటి ముందు ఉన్న మసీదు నిర్మాణపు పనులు ఉన్న%శీ%దున కూలి పనులకై వెళ్లడముతో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. ఇలా మృతురాలి వద్ద బంగారు, వెండి ఆభరణాలు, కొంత నగదు ఉన్నదని వాటిని ఎలాగైనా దొంగిలి%శీ%చాలని నిచ్చయించుకొని లింగంపేట్ గ్రామంలోని మృతురాలు లక్ష్మ ఇంట్లోకి తేదీ 20.4.2025 సాయంత్రం వెళ్ళి ముందు ఉన్న పరిచయం ప్రకారం నమ్మకముగా మాట్లాడి అతను పన్నిన పథకం ప్రకారం ఇంట్లో ఎవరు లేనిది గమనించి చీరతో ఉరివేసి భిగించి హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు నగదును దొంగలించి పారిపోయాడు.



### నిందితుడి పూర్తి వివరాలు:

లింగంపేట మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన గారబోయిన శ్రీకాంత్ ఇతనిపై గతంలోనే తొమ్మిది కేసులు ఉన్నాయి అన్నారు.

### స్వాధీనం చేసుకున్న వాటి వివరములు

ఒక జత బంగారు కమ్మలు, ఒక జత బంగారు మాటీలు పక్క పుల్లలు, ఒక జత వెండి పట్టగోలుసులు 4 మట్టెలు, మృతురాలి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న అన్నారు. కేసు చేదించి, నిందితుడిని గుర్తించి అతని వద్దనుండి బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేయుటలో చాకచక్యముగా వ్యవహరించిన ఎల్లారెడ్డి సీఐ, లింగంపేట్ ఎస్సై, కానిస్టేబుల్ మురళి, జవ్వి నాయక్ మరియు ఐటీ – కోర్ శ్రీనివాస్ లకు జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.



## పదవ తరగతి ఫలితాలలో శ్రీ వేద ప్రభంజనం

**కోటగిరి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి** కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాలలో శ్రీ వేద హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించారు ఉమ్మడి మండలాల టాపర్గా శ్రీ వేద హై స్కూల్ విద్యార్థి కొత్తపల్లికి చెందిన విక్రం 559 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు ఉమ్మడి మండలాల రెండవ టాపర్ గా ఆయేషారా 539 మార్కులు సాధించారు పాఠశాల నుంచి మొత్తం 23 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకాగా 23 మంది విద్యార్థులు పాసయ్యారు పాఠశాలకు చెందిన జోయ 524 ఆఫ్రిన్ 522 అర్జున్ 5 18 అక్షయ 51 1 మౌనిక 508 అరుంధతి 502 మార్కులు సాధించారు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన శ్రీ వేద హైస్కూల్ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ కరస్పాండెంట్ తెల్ల అక్షర ఉపాధ్యాయ బృందం అభినందించారు.





తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవతరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ బాల్కొండ విద్యార్థులు 100 శాతం పాస్ అయ్యారు , అని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపినారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ లో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది మరియు 500 మార్కులు గల (40) మందికి శుభాకాంక్షలు తెలిపినారు మరియు టాపర్ విద్యార్థులకు

1. తోపారం గంగోత్రి 571
2. మొతుకుర్ వర్షిణి 568
3. వేంపల్లి నవత 564
4. తోగర్ల రవళిక 565

ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ మరియు వైస్ ప్రిన్సిపల్ గణేష్ గారు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో లో విఘ్నేష్, ముతేన్న పాల్గొన్నారు.




## శ్రీ వివేకానందలో 100% ఉత్తీర్ణత

ఫోటో, ఉత్తమ మార్కులు సాధించిన బాలికలు

**కోటగిరి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి** కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాలలో శ్రీ వివేకానంద పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రజని శ్రీనివాస్ తెలిపారు సాధారణ విద్యార్థులతో ఆంగ్ల మాధ్యమంలో అసాధారణ ఫలితాలు సాధిస్తూ నాటి నుండి నేటి వరకు 100% ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు, ఉత్తీర్ణత సాధించిన పాఠశాల విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు, ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.




## పది ఫలితాల్లో యశశ్రీ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**కోటగిరి ,ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని యశస్వి హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కోటగిరి యశశ్రీ హైస్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ చాటారు. కోటగిరి ఉమ్మడి మండలాల టాపర్ గా మామిడి అమ్ములు 558/600. మండల సెకండ్ టాపర్ గా పి.వర్ణికప్రియ 549/600. ఇఫ్రా నాజ్ 537/600. పి.లక్ష్మి 536/600. ఆకాంక్ష 536/600. ఇంతటి అద్భుతమైన ఫలితాలకు కారకులైన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కరస్పాండెంట్ పి.అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## పది ఫలితాల్లో సత్తాచాటిన టీజీఎంఆర్ఎస్ విద్యార్థిని

### అయేషా జాబిన్



**రెంజల్, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** పదవ తరగతి ఫలితాలలో రెంజల్ మండలం లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థిని అయేషా జబిన్ 600 మార్కుల గాను 569 మార్కులు ఉత్తీర్ణత సాధించి మండల టాపర్ గా నిలిచింది. తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు కే. దివ్య 600 మార్కుల గాను 565 మార్కులు, జితిష్ 600 మార్కుల గాను 555 మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నీల విద్యార్థిని రిమ్ షా మెహరాజ్ 600 మార్కుల గాను 552 మార్కులు సాధించారు మండలంలో ఉత్తీర్ణతతో అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. మండల పరిధిలోని వివిధ పదవ తరగతి పరీక్షల్లో 98.97 ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు.



## నీలాలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

**రెంజల్, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి ):** జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున నీలా గ్రామంలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి విట్టల్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. మొత్తం 177 గేదెలు మరియు 300 ఆవులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగ ఇసుక తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు

### ఎస్సై చంద్రమోహన్

**రెంజల్, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలకేంద్రం లోని నీల గ్రామంలో గల వాగు నుండి అధికారుల అనుమతి లేకుండా ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గ్రామస్తుల సమాచారం మేరకు రెంజల్ ఎస్సై చంద్రమోహన్ సిబ్బందితో తక్షణమే చేరుకొని ఎటువంటి అనుమతు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసినట్లుయితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## పది ఫలితాల్లో యశశ్రీ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**రుద్రూర్,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కోటగిరి యశశ్రీ హైస్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ చాటారు. కోటగిరి ఉమ్మడి మండలాల టాపర్ గా మామిడి అమ్ములు 558/600. మండల సెకండ్ టాపర్ గా పి.వర్ణికప్రియ 549/600. ఇఫ్రా నాజ్ 537/600. పి.లక్ష్మి 536/600. ఆకాంక్ష 536/600. ఇంతటి అద్భుతమైన ఫలితాలకు కారకులైన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కరస్పాండెంట్ పి.అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



## పదో తరగతి ఫలితాల్లో 20వ స్థానంలో కామారెడ్డి జిల్లా

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 30** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కామారెడ్డి జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 12,542 మంది పరీక్ష రాయగా 11,871 మంది పాసయ్యారు. 6,128 మంది బాలురులో 5,716 మంది 6,414 మంది బాలికలో 6,155 మంది పాసయ్యారు బాలురు 93.28, 95.96, 94.65 పర్సంటేజ్తో కామారెడ్డి జిల్లా 20వ స్థానంలో నిలిచింది.

## గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించొద్దు

### మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు



**బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి ఏప్రిల్ 30** అనుమతులు లేని పాఠశాలల్లో తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించొద్దని ఎంఈఓ నాగేశ్వరరావు సూచించారు. బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. బాన్సువాడ మండలంలో 20 ప్రైవేటు పాఠశాలలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని పేర్కొన్నారు. మిగతా వాటికి ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీ చైతన్య, అర్బర్ హైట్స్, మదీన స్కూల్స్ కి ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. ఈ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని తల్లిదండ్రులు పిల్లలను దృష్టిలో పెట్టుకొని గుర్తింపు ఉన్న పాఠశాలలో మాత్రమే చేర్పించాలని అన్నారు. కొన్ని పాఠశాలలు గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను పక్కదో పట్టిస్తున్నారని ఈ విషయం తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

## బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ





**ప్రజా జ్యోతి ఆర్ సి ఏప్రిల్ 30** బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు మండల ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన వాసవి పబ్లిక్ స్కూల్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 30:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వాసవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ హనుమంతరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 26 మంది 500 పైగా మార్కులు సాంధించారు పరీక్షలు వ్రాసిన 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100 ఫలితాలు సాధించారు తమ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన 600 కు గాను సాధించిన అత్యధిక మార్కులు మధుశాలిని 570 సారియా 570 టి వైష్ణవి:565 తాండియా సుల్తానా 565 ధనుష్మి. 563 రమ్యశ్రీ 561 సాధించారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు ఈ ఫలితాలు సాధించేలా కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థి అదృశ్యం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 30** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పెద్ద బజారుకు చెందిన మామిండ్ల రవీంద్ర నిఖిల్(23)అనే విద్యార్థి ఏప్రిల్ 28 నుండి కనిపించడం లేదు. ఈ మేరకు అతని తల్లి మామిండ్ల నందిని ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు బుధవారం తెలిపారు ఇంటి నుంచి వెళ్లిన నిఖిల్ కనిపించడం లేదని అతని ఆచూకీ తెలిస్తే కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో తెలపాలని కోరారు.



## నూతన గృహప్రవేశానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే

**రామారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** సదాశినారు మండల బీసీ నాయకులు నూతన గృహప్రవేశానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, సదాశివనగర్ మండల్ మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని పరిశీలించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ నాయక్ ధర్మారావుపేట్ సురేష్ గురజాల నారాయణరెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.



కడావత్ గణేష్ 558/600



ప్రణీత్ 556/600

## పది ఫలితాల్లో నాగిరెడ్డిపేట్ మండల టాపర్‌గా కడావత్ గణేష్


**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గిరిజన గురుకుల పాఠశాల నాగిరెడ్డిపేట్ చెందిన విద్యార్థి కడావత్ గణేష్ మండల టాపర్ గా నిలిచాడు. మండలంలో మొత్తం ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా బాలికల పాఠశాల,ఆదర్శ పాఠశాల,గిరిజన గురుకుల పాఠశాలలున్నాయి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాండూర్,కస్తూర్బా బాలికల పాఠశాల,ఆదర్శ పాఠశాలలో 100 శాతం ఫలితాల్లో ముందు ఉండగా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొల్లారం (88.6) శాతం,ఆత్మకూర్ (94.4) శాతం,గోపాల్ పెట్ (95.7),మాల్తుమ్మెద(97.1) శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.గిరిజన గురుకుల పాఠశాలకు చెందినా కడావత్ గణేష్ 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాదాని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాల్తుమ్మెద పాఠశాలకు చెందిన ప్రణీత్ 600 మార్కులకు గాను 556 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచినట్లు మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు.

# సమాజ శ్రేయస్సుకు పాటుపడ్డ వ్యక్తి బసవేశ్వరుడు

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 30 పెద్ద కొడపగల్ మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్, మండలాధ్యక్షుడు సంతోష్ దేశాయ్ ఆధ్వర్యంలో వీరశైవ మహాత్మ బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం వీర శైవ లింగాయత్ మండలాధ్యక్షుడు సంతోష్ దేశాయ్ మాట్లాడుతూ.... గొప్ప సామాజిక సంస్కర్త, తత్వవేత్త, ప్రజల నాయకుడు అన్నారు.సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహానుభావులు అన్నారు. లింగాయత్ ధర్మాన్ని ప్రవర్తించారు, అందరికీ సమానత్వం ఉండాలన్న సిద్ధాంతాన్ని నమ్మారు అన్నారు. వీరశైవ లింగాయత్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లప్ప పటేల్ మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సుకు పాటుపడ వ్యక్తి బసవేశ్వరుడు అని కొనియాడారు. సమాజానికి బసవేశ్వరుడు చేసిన సేవలను కొనియాడారు.అప్పటి కాలంలో కులవ్యవస్థ, స్పృశ్యత,వివక్షలు ప్రజలను విభజించారు.కానీ బసవేశ్వరులు "కర్మే వేళాసికే ధర్మ" అనే సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. అంటే, మంచి పనులు చేసే వారే నిజమైన భక్తులు అన్నది వారి నమ్మకం. "వచన సాహితి" అనే ఆధునిక కవిత్వాన్ని అభివృద్ధి చేశారు.



ప్రజల భాషలో ఉండి సామాన్యులందరికీ అర్థమయ్యేలా ఉండేది. ఇది ప్రజలను చైతన్యపరిచింది,ధర్మం గురించి అవగాహన కల్పించారు.బసవేశ్వరులు సద్భావనకు, సేవకు, సత్యానికి ప్రతీక. వారి ఆలోచనలు నేటికీ ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. మనమందరం వారి సిద్ధాంతాలను అనుసరిస్తే సమానతతో కూడిన సమాజాన్ని నిర్మించగలం అన్నారు.ఈ జయంతి సందర్భంగా మనం బసవేశ్వరుల జీవితాన్ని స్మరించుకొని, వారి మార్గాన్ని అనుసరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లప్ప పటేల్, మండల అధ్యక్షులు సంతోష్ దేశాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి, కాశీనాథ్ దేశాయ్, విజయ్ దేశాయ్, శామప్ప పటేల్, బసవరాజు దేశాయ్, డాక్టర్ ఆనంద్ దేశాయ్, హన్మండ్లు దేశాయ్ ,కల్లూరి పండరి, డాక్టర్ సంజువ్ తదితరులు పాల్గొన్నారు




## పదవ తరగతిలో వాగ్దేవి హైస్కూల్ విజయకేతనం

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి హై స్కూల్ విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆ యొక్క పాఠశాలకు 10వ తరగతి మార్కుల జాబితా గురువారం వెలువడటంతో ఆ పాఠశాల విజయకేతనాన్ని వ్యక్తం చేసింది. 2025 సంవత్సరం గాను 100% మార్కులతో విజయాన్ని సాధించామని తెలిపారు. ఈ యొక్క హై స్కూల్ లో విజయం సాధించడంలో పూర్తిగా పదో తరగతిలో 600 మార్కులకు గాను విజయాన్ని సాధించిన విద్యార్థులు 579,574,566,563,561,559, విధంగా మార్కులు సాధించడమే కాకుండా 31 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గర్వకారణం అని ఆ యొక్క పాఠశాల ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క పాఠశాలలో 100% మార్కులతో 10వ తరగతి విద్యార్థులు ప్రతిభాను సాధించారని ఈ యొక్క కళాశాల ప్రిన్సిపాల్ బద్ధం రాజశేఖర్, హెడ్మాస్టర్ మార్టిన్, పాఠశాల అధ్యాపకులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల సిబ్బంది. పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షల్లో బాన్సువాడ డివిజన్ టాపర్ 576 మార్కులు సహస్ర



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 30. బాన్సువాడ పట్టణంలోని వాసవి హై స్కూల్ ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో డివిజన్ టాపర్ గా వాసవి స్కూల్ విద్యార్థి సహస్ర నిలిచారు. పదవ తరగతిలో 600 మార్కులకు 576 మార్కులు సాధించి బాన్సువాడడివిజన్ టాపర్గా విద్యార్థి సహస్ర నిలిచి అందరి మన్ననలు పొందారు. తండ్రి సాధారణ లైన్మెన్ కాగా తండ్రి ఆరోగ్యం బాగా లేకున్నా సహస్ర కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించడంతో సహస్ర సాధించిందని గ్రామస్తులు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.


నాయిని లాస్య రెడ్డి


బి సాత్విక


జే. తరుణ్ తేజ

## పదవ తరగతిలో ఆణిముత్యాలు

రామారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థుల 10వ తరగతి ఫలితాలు గురువారం వెలువడడంతో మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన బి సాత్విక 600 మార్కులు 567 మార్కులు సాధించడం అదేవిధంగా నాయిని లాస్య రెడ్డి 600 మార్కులకు గాను 570 మార్కులతో రెండవ స్థానంలో అదేవిధంగా జె.తరుణ్ తేజ 600 మార్కులకు గాను 571 మార్కులు సాధించడం జరిగిందని మండల ఎంఈఓ ఆనంద్ రావు, సంతోష వ్యక్తం చేశారు. యావరేజ్ గా అన్ని పాఠశాలలో రిజల్ట్ బాగా వచ్చిందని తెలిపారు.ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు సంతోష్ వ్యక్తం చేయడం జరిగింది.

## తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడుకి అవమానం




కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 30: కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు పరిహారం రంగాచారి విగ్రహానికి మరియు ఇతర విగ్రహాల ముందు పర్మిషన్ లేకుండా వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కల్పించే విధంగా ఇక్కడ స్థానికంగా ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారు కావున రంగాచారి అతి చిన్న వయసులోని మరియు కామారెడ్డి ప్రాంతానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట రైతంగ అమరవీరుడు రంగాచారి విగ్రహాన్ని కనబడకుండా కొందరు అవగాహన లేనివారు చేయడం జరిగింది కావున మున్సిపల్ అధికారులు వారిపై చర్య తీసుకుని మేడే సందర్భంగా తొలగించాలని కోరుకుంటున్నారు



## పది ఫలితాల్లో మండల్ టాపర్గా జీవదాన్ హైస్కూల్ విద్యార్థులు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షా ఫలితాలను విడుదల చేసింది. ఈ ఫలితాలు ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న మొత్తం 718 మంది పదవ తరగతి విద్యార్థులకు గాను 674 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎల్లారెడ్డి ఎంఈఓ రాజులు తెలిపారు. ఎల్లారెడ్డి మండల పదవ తరగతి ఫలితాల్లో జీవదాన్ విద్యార్థి మండల టాపర్ గా నిలిచారు. వై. గిమగిరి 600 మార్కులకు గాను 576 మార్కులు సాదించి మండల టాపర్ గా నిలిచింది. అదేవిధంగా నబీల నూరీన్ 600 మార్కులకు గాను 572 జీవదాన్ హై స్కూల్, చందన 600 మార్కులకు గాను 572 రేణుక హై స్కూల్ ఎల్లారెడ్డి మార్కులు సాదించి మండల సెకండ్ టాపర్ నిలిచాడు. దీంతో పాఠశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు తల్లిదండ్రులు అభినందించారు.

### పది ఫలితాల్లో మెరిసిన మోడల్ విద్యార్థులు

ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో డి. మానస 600 మార్కులకు గాను 568 మార్కులు, డి. పింకీ బాయి 600 మార్పులకు గాను 568 మార్కులు, కే అంజలి 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. దీంతో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

### పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు

అదేవిధంగా ఎల్లారెడ్డి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుట్ల, అన్నసాగర్ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు పది ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎల్లారెడ్డి ఎంఈఓ రాజులు తెలిపారు. గండిమాసానిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న డి. మంజుల 600 మార్కులకు గాను 525 మార్కులు, వెలుట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో వై ప్రవళిక 600 మార్పులకు గాను 511 మార్కులు, కే అర్చన 600 మార్పులకు గాను 499 మార్కులు, బి.శ్రీకాంత్ 600 మార్కులకు గాను 454 మార్కులతో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబడుచినట్లు ఎంఈఓ రాజులు తెలిపారు. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు





ఎల్లారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి చెందిన ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ సోదరుడు నాగం వెంకట్ వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, తాజా మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తమ వెంట పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలతో వృద్ధురాలు మృతి

ఎల్లారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) ఓ వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామంలో చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి ఎల్లారెడ్డి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కళ్యాణి గ్రామానికి చెందిన బండారి విట్టవ్వకు ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు సంతానం, అందరికీ వివాహమైంది. ఎవరిది వారు ఉంటున్నారు. ప్రస్తుతం విట్టవ్వ తన కొడుకుతో పాటే తన భర్తతో కలిసి ఒకటే ఇంట్లో ఉంటున్నారు. గత కొన్ని రోజుల నుండి ఎవరిది వారు వేరుగా వండుకొని తింటున్నారు. గత పది రోజుల క్రితం విట్టవ్వ యొక్క గ్యాస్ సిలిండర్ అయిపోవడంతో అప్పటినుండి తన కొడుకు సిలిండర్ ను వాడుకుంటున్నది. ఈనెల 29వ తేదీన ఉదయం విట్టవ్వ తన కొడుకు గ్యాస్ సిలిండర్ పై వంట చేసుకుంటుండగా సాయిలు భార్య అయిన లావణ్య ఎందుకు మా సిలిండర్ పై వండుకుంటున్నావనే విషయంలో గొడవ దిగింది. ఇట్టి గొడవలో వెంటనే విట్టవ్వ భర్త అయినా సాయన్న కల్పించుకొని వారిని విడిపించినాడు ఆ తర్వాత అదే రోజు ఉదయం 11 గంటలకు విట్టవ్వ తన ఇంటి ముందు రక్తపు వాంతులు చేసుకుంటూ కనిపించగా విట్టవ్వ భర్త అయినా సాయన్న ఆమెను ఏమైంది అని అడగగా విట్టవ్వ తను ఇంట్లో ఉన్న బాత్రూంలోని యాసిడ్ తాగినది అని చెప్పింది. దీంతో వెంటనే సాయన్న విట్టవ్వను ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుండి డాక్టర్ల సూచన మేరకు బాన్సువాడ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. విట్టవ్వ భర్త అయిన సాయన్న తన భార్య మృతి పట్ల అనుమానం వ్యక్తపరుస్తూ తన కొడుకు కొట్టడం వల్ల గాని, యాసిడ్ తాగడం వల్ల గాని తన భార్య చనిపోయి ఉండవచ్చని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి ఎస్ఐ బి.మహేష్ తెలిపారు.



## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా

### ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 30. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మే 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ.యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్ అన్నారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా సంతోషంగా గడపాలి

### సుదీర్ఘకాలం దాదాపు 36 సంవత్సరాలు సేవలందించిన ఎస్సై వెంకటేశ్వర్లు ఎస్సైని శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 30. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న యస్. వెంకటేశ్వర్లు ఎస్సై ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహిచిన్నారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో వెంకటేశ్వర్లు కు జిల్లా ఎస్పీ పూలమాల వేసి శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. పోలీసు శాఖలో అందించిన సేవలు మరువలేనివని, కామారెడ్డి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. మీ అనుభవం సేవలు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తివంతం అని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1989వ సంవత్సరంలో వెంకటేశ్వర్లు పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం జరిగిందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ఎస్సై వెంకటేశ్వర్లు ని చివరగా జిల్లా ఎస్పీ సిబ్బంది కరతల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్బి ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్సంతోష్ కుమారు , నవీన్ కుమార్, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి):ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతం నుంచి పోచారం గ్రామంలోకి బుధవారం ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా వేకువ జామున ట్రాక్టరులో నింపుకొని ఇసుక తరలిస్తున్నట్లు విశ్వనీయ సమా చారం మేరకు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద దాడి చేసి ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.



## వేద తత్వంపై ఆధారపడిన గ్రామం.. వెంకంపల్లి గ్రామం



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): భగవద్గీతలో పరమత్మ శ్రీకృష్ణుడు చెప్పిన మార్గంలోని ప్రజలు ప్రయాణం చేయాలని స్వధ్యాయ పరివారం తెలియజేస్తుందని స్వధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకంపల్లి గ్రామస్తులు స్వధ్యాయ మార్గంలో జీవిస్తున్నారని, ఈ జీవనంతో గ్రామంలో గల 100 కుటుంబాలు కలిసి ఏకతాటిగా పరమ పూజ్య పాండురంగ అథవాలే బోధించిన మార్గంలో జీవిస్తున్నామని, ఈ మార్గం అనుసరించడం వలన సుఖసంతోషాలతో జీవిస్తున్నామని, అమృతాలయం ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో యోగేశ్వర కృషి ఏర్పాటు చేసి పంటలు సమృద్ధిగా పండాలని విధులగుండా మంగళ హారతులతో జై యోగేశ్వర్ అంటూ, భూమి పూజ చేసే క్షేత్రానికి చేరుకొని చిన్న పెద్ద తేడా లేకుండా హమారాశక్తి కృష్ణకు భక్తి అంటూ వ్యవసాయ క్షేత్రంలో మొలకలను వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన ఎల్లారెడ్డి గురుకుల విద్యార్థులు



ఎల్లారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర బుధవారం పదవ తరగతి పరీక్ష ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకులలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు జి భార్గవ్ 600 మార్కులకు గాను 559 మార్కులు, ఐ సృజన్ కుమార్ 600 మార్కులకు గాను 554 మార్కులు, ఎస్ మల్లేష్ 600 మార్కులకు గాను 548 మార్కులు, బి రక్షిత్ 600 మార్కులకు గాను 547 మార్కులు, కె సాయి ప్రకాష్ 600 మార్కులకు గాను 545 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. పాఠశాలలో మొత్తం 75 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 74 మంది విద్యార్థులలో 73 మంది విద్యార్థులు 98.6శాతంతో ఉత్తీర్ణత పొందారని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. మంచి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు అభినందించారు.